
# విషవలయం

జి. రాజ్యలక్ష్మి




అది. డిగ్రీ కాలేజి.

"ఏయ్ గీత ! ఎలా రాశావే?"

తను రాసినవన్నీ సరిగ్గా వున్నాయో లేదో అని పుస్తకం తిరగేసి చూసుకుంటూన్న గీత ఉలిక్కిపడింది. "అబ్బ ! ఏం రాయటం లెద్దూ! ఏదో ఒక మాదిరిగా రాశాను."

"ఊహు.. ఏం మాట్లాడతావే ! అందుకే నిన్ను చూస్తే ఒళ్ళుమండేది" అంది రమ.

"అయినా దానికి భయం ! బాగా రాశానంటే ఎక్కడ అసూయ పడతామో అని" అంది అప్పుడే వచ్చిన ఉమ.

"సరే దానికేం గానీ ! పరీక్షలు ఇవాళతో ఆఖరు కదా!" అంది రమ.

"అవును కదా!" ఉమ అంది.

"ఎవరెవరికి క్లాస్ వస్తుంది. ఎవరికి క్లాస్ రాదు చెప్పాలి. త్వరగా చెప్పండి" అంది రమ.

"నేనయితే క్లాసొచ్చేట్టుగా రాశాను కానే, పాసవుతాను" అంది ఉమ.

"సరే నాకు డావరికం వుండదని మీకు తెలును కదా! నాకయితే కచ్చితంగా క్లాసు వస్తుంది" అంది రమ.

"నాకూ అంతే. క్లాసు వస్తుంది" అంది గీత అప్పటికి దారికి వస్తూ.

"చూడండి అమ్మాయిలూ! ఇన్నాళ్లూ నిద్రాహారాలు లేక చదివాం కాబట్టి...."

"కాబట్టి...."రమను అనుసరిస్తూ అంది ఉమ.

"అంటే సినిమాకా?" అంది గీత.

"అవును" అంది రమ.

"సినిమాకయితే నేను రాను" అంది ఉమ.

"ఏం?"

"ఏమో బాబూ! నాకు చాలా బోర్‌గా అనిపిస్తుంది. ఎంచక్కా పబ్లిక్ గార్డెన్స్ లేదా వేసవి కాబట్టి టాంక్‌బండ్ అయితే చాల బాగుంటుందని నా ఉద్దేశం" అంది ఉమ.

"అలాగే చేద్దాం రమా! సాయంకాలం గంటలకల్లా పబ్లిక్ గార్డెన్స్‌కు వచ్చి అక్కడ కూచుని కాసేపు మాట్లాడుకుని హొటల్‌కు వెళ్ళి కాఫీ. టిఫిన్ తీసుకుని టాంక్‌బండ్‌కు వెళ్దాం. ఓ.కే?" అంది గీత.

"ఓ.కే. "అంది రమ.

* * *

"హాయ్ గీత !" ఏదో చూస్తున్న గీత ఉలిక్కిపడి తిరిగి చూసింది. ఉమ. రమ.

"పాపం చాలా సేపట్నుంచి ఎదురు చూస్తున్నట్లున్నావు" అంది రమ.

"ఏం లేదు. నేనూ ఇపుడే వచ్చి కూర్చుని అటువైపు చూస్తుంటే మీరు వచ్చి..."

"అంతరాయం కలిగించినందుకు చింతిస్తున్నాం" అంది రమ జోక్‌గా.

"ఊరుకోండి ! అయినా మీ అంత సరదాగా నేను మాట్లాడలే ను."

"ఈ మూడేళ్ల స్నేహంలో సరదాగా మాట్లాడడం

కూడా రాలేదు నీకు. ఇప్పుడు ఎవరికి వారు వేరయిపోతున్నాం" అంది ఉమ.

"సరే! ఈ మాటలకేంకానీ నిన్నటి పరీక్షలతో మూడేళ్ళ డిగ్రీ అయినట్లే కదా. క్లాసు వస్తుందని అనుకొంటున్నాం కూడా. అందుకని దీని తర్వాత భవిష్యత్తులో మీరు ఏం కాదలచుకుంటున్నారో, ఏం చెయ్యదలచుకున్నారో మనసు విప్పి చెప్పాలి. ముందుగా గీత! చెప్పు గీతా!" అంది ఉమ.

గీత ఇలా చెప్పాల్సి వస్తుందని అనుకోలేదు. అయినా తన అభిప్రాయం ఇప్పుడు చెప్పక తప్పదు అనుకుంది. "డిగ్రీ అయినట్లే కాబట్టి నాకు మొదటి నుంచి బాంక్ ఉద్యోగం చేయాలని కోరిక. అదీకాక నా జీవితభాగస్వామి పెద్ద ఆఫీసరు అయ్యుండాలి అని నా కోరిక' ' అంది గీత.

ఆశ్చర్యపోయారు ఉమ, రమ. కారణం గీత ధనవంతుల అమ్మాయి కాదు. అయినా గీత గీత లాగే నన్నగా, అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది నొక్కుల జుట్టుతో.

"భగవంతుడు నీ కోరిక తీరుస్తాడని నేను అభయమిస్తున్నాను!" అంది రమ అభయ హస్తంగా పెట్టి తన చేతిని. గీత ఎక్కడ బాధపడుతుందో అని పైకి అలా అంది.

"ఇక ఉమ చెప్పాలి" అంది గీత నవ్వుతూ.

ఉమ సిగ్గుతో తల దించుకుంది.

"ఉమా బతిమాలించుకోకు. అయినా ఇవేం పెళ్లి చూపులా తల దించుకున్నావ్"అంది గీత.

"పెళ్ళి చేసుకుని మంచి గృహిణి అనిపించుకుని, పిల్లల్ని ఆణిముత్యాల్లా తీర్చి దిద్ది, వాళ్ళు గొప్పవాళ్లయితే చూసి మురిసి పోవాలన్నది నా అతిపెద్ద కోరిక"అంది ఉమ.

"కాదు కాదు. ప్రతి స్త్రీ కావాలి అని కోరుకునే అతి మామూలు పాత కలవు కోరిక. అయినా పెళ్లే జీవిత పరమావధి కాదుగా ఉమా? భగవంతుడు సున్నితమయిన నీ కోరికలు తప్పకుండా తీర్చాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.. ఆఁ.. రమా! ఇక నీ వంతు" అంది గీత.

"నేను.... నాకు... కట్నం తీసుకోనివాడిని చేసుకోవాలని నా అభిలాష."

"తీసుకుంటే?" అంది ఉమ.

"రాజీ పడతావా?" అంది గీత.



ఏం చేశానో చెప్పుకోండి చూద్దాం!

"ఏమో ముందుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవటం నాకు ఇష్టం లేదు. నా అభిలాష చెప్పానంతే" అంది రమ.

"చీకటి పడుతూంది ఇక లేద్దామా?" అంది ఉమ.

"గీతా, రమా! నేను రేపు గుడివాడకు వెళ్ళిపోతున్నాను ఇక మళ్లీ మిమ్మల్ని చూస్తానో, లేదో"అంది ఉమ దిగులుగా!

"ఛ! అలా మాట్లాడతావేంటి ఉమా? నీ పెళ్లికి మేం రావాలి. మా పెళ్లిళ్లకి నీవు రావాలి. అవును కదూ?" అంది గీత.

"నీవు, రమ ఇక్కడే వుంటారు ఎంచక్కా కలుసుకోవచ్చు" అంది ఉమ మళ్లీ.


"పోనీ నీవు కూడా మాతో ఇక్కడే ఉండిపో ఉమా" అంది రమ.

"ఆఁ అనటం తేలికేలే!" అంది ఉమ నవ్వుతూ. "మీరు వుంచుకున్నా మా అమ్మానాన్నలు ఉండనివ్వరు. అన్నా వదిన కాబట్టి ఇక్కడ చదువుకుంటానంటే ఉంచారు" అంది ఉమ.

"ఇంత చీకటి వడ్డ తర్వాత టాంక్‌బండ్‌కు వద్దు కానీ, హోటల్లో టిఫిను, కాఫీ తీసుకుని వెళ్లిపోదాం" అంది గీత.

"సరే" అంటూ లేచారు ఉమ, రమ.

• • •




"అమ్మాయి ఇంకా రానట్లుందే?"అన్నారు ప్రసాదరావు.

"అవునండీ! దానికోసమే చూస్తున్నాను. టైము తొమ్మిది దాటి నట్లుంది" అందోళనగా అంది శారదమ్మ.

"అరుణ, రాజి నిద్రపోయారా?"

"ఆఁ."

"శారదా!" ఏదో చెప్పటానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఉంది. ఆయన వాలకం.

"ఏమిటండీ?"

"మన రమకి మంచి సంబంధం వచ్చిందోయ్."

"నిజంగానా! ఏంచేస్తున్నాడండీ ఆ పిల్లవాడు?" అంది శారదమ్మ సంతోషంగా.

"ఇంజనీరు. వారికి ఇల్లుఉంది. తల్లీ, తండ్రీ ఉన్నారు. ఆ అబ్బాయికి ఒక చెల్లెలు. వివాహం కుదిరింది. కానీ..." ఆగిపోయారు ప్రసాదరావు.

"ఏమయిందండీ..?"

"వారికి ఎనభైవేలు కట్నం కావాలట" అన్నారు ప్రసాదరావు.

"ఎనభై వేలా? ఏమండీ మనస్తోమతకు తగ్గ సంబంధం చూడక ఇంత పెద్ద ఎత్తు సంబంధం ఎందుకండీ? తలకు మించిన భారం మన వల్ల కాదండీ!" అందావిడ.

"ఆలోచించాను శారదా! ఇది వద్దనుకుంటే, కాళ్ల ముందరికి వచ్చింది తన్నుకుంటే చెప్పులు అరిగేలా తిరగాలి అందుకని.."

"అందుకని?" రెట్టించింది శారదమ్మ.

"ఇల్లు అమ్మేద్దాం శారదా!" అన్నారు బాధగా.

"ఏమండీ, బాగా ఆలోచించారా? కష్టపడి, నోరు కట్టుకుని కట్టుకున్న ఇల్లు ఇది. దీన్ని అమ్మేసి మనం ఏమైపోవాలండీ? ఆడపిల్లల్ని కన్నందుకు ఇంత శిక్షా?" అందావిడ ఏడుస్తూ.

"మనకి పిల్లలకు పెళ్లిళ్లు చేయటానికి కనీసం ఈ ఇల్లయినా అడ్డుపడుతున్నది. ఈ ఆధారం కూడా లేని మధ్యతరగతి ఆడపిల్లల తండ్రుల మానసిక వేదన నాకు బాగా తెలును. నువ్వు రమకు చెప్పు రేపు సాయంత్రం వారువ స్తున్నారని." అనేసి శారదమ్మ మరో మాట మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా అక్కడ్నుంచి వెళ్ళిపోయారు ప్రసాదరావు.

• • •

"మీరేం చదువుకున్నారు?" అన్న ప్రశ్నకు ఒకసారి వంచిన తల ఎత్తి అతన్నిచూసి "ప్రస్తుతం బీకాం చివరి ఏడాది పరీక్షలు రాశాను" అంది గీత. 'బాగున్నాడు' అనుకుంది మనసులో. తెల్లగా, అందంగా, అచ్చంగా సినిమాలో చూసినట్లు, నవలలో చదివినట్లున్నాడు' అనుకుంది.

"ఏవమ్మా! ఎంత సేపు తలవంచుకుని కూచుంటే అబ్బాయి ఎలా ఉన్నాడో ఎట్లా తెలుస్తుందమ్మా? ఇతన్ని 'కుమార్' అంటారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆఫీసరు"అన్నాడు మధ్యవర్తి.

మళ్లీ ఒకసారి చూసింది. అతను తననే చూస్తున్నాడు. వెంటనే తల దించేసింది.

"ఎన్నో సంబంధాలు తీసుకొచ్చానండీ రమణయ్య గారూ! దేనికీ అవుననలేదు. దీనికేమంటారో మరి?" అన్నాడాయన.

"ఏరా నాన్నా! ఉత్తరాలు రాస్తామని పాపం వాళ్ళకు ఆశపెట్టడం దేనికి? ఏదో ఒక మాట ఇక్కడేచెప్పరాదూ?" అంది వచ్చినావిడ.

అతని పినతల్లి అని తర్వాత తెలుసుకుంది గీత

"నాకు నచ్చింది" అన్నాడు కుమార్ గీతనే చూస్తూ.

గీత సంతోషానికి అవధులు లేవు.

"మరి కట్నం, వగైరా..." అందుకున్నాడు మళ్లీ మధ్యవర్తి.

"మాకు కట్నం అవసరం లేదండీ! మా వాడికి నచ్చడమే ముఖ్యం" అందావిడ.

'అనుకున్నది అనుకున్నట్లుగా పొందగలిగే భాగ్యం ఎంతమందికుంటుంది' అని గీత సంతోషసాగరంలో తేలిపోయింది.

* * *

"మొన్న ఒక సంబంధం ఉందని వెళ్లి వచ్చారు కదా! ఏమన్నారు?" అన్నది సావిత్రమ్మ.

"ఏమంటారు? చూడటానికి వస్తామన్నారు" మామూలుగా అన్నాడు సత్యమూర్తి.

"ఎప్పుడు?"

"రెండు రోజుల తర్వాత మంచి రోజు చూసుకుని వస్తామన్నారు" అని అక్కడ్నుంచి మేడ మీదకు వెళ్లాడాయన.

"భగవాన్! ఇదయినా కుదిరేలా చూడు" అంటూ కనపడని దేవుడిని వేడుకుంది ఉమ.

ఉమ అనాకారి కాదు. విద్యాహీనకాదు. తెల్లగా, సన్నగా, కొద్దిగా పొట్టిగా వుంటుంది. కానీ పొట్టి అనీ, జాతకాలు అనీ, ఉద్యోగిని అనీ వచ్చిన సంబంధాల వారు కారణాలు చెబుతున్నారు. ఈ బాధలకు తోడు మరిన్ని వ్యథలకు గురి చేస్తున్నారు. ఇంట్లో వారు, బయటి వారు.

అన్నట్లుగా పెళ్లివారు రానే వచ్చారు. కాఫీ ఫలహారాలు సేవించటం పూర్తయింది.

ఉమను తీసుకొచ్చి కూర్చోబెట్టారు కుర్చీలో.

అంతటా నిశ్శబ్దం అలుముకుంది.

వాళ్లు అయిదుగురు వచ్చారు.

నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ సత్యమూర్తి స్నేహితుడు శర్మ "అమ్మాయి బి.కాం. పాసయింది. ఏమయినా అడగదలచుకుంటే అడగండి నీవు కూడా తల ఎత్తి అబ్బాయిని చూడమ్మా ఉమా!" అన్నారు.

పెళ్లికొడుకు అన్నగారు కల్పించుకుని "మీ హాబీలేమిటండీ" అన్నాడు.

'పెళ్లికొడుకు తరఫున వకాల్తా పుచ్చుకున్నాడన్న మాట. అతని నోరు ఏమయిపోయిందో' అనుకుని తల ఎత్తి "పుస్తకాలు చదవటం, టీవీ. చూడటం" అంది.

"నీవేమన్నా అడుగు బాబూ" అన్నారు శర్మ.

అంతవరకూ నోరు వెళ్లబెట్టి చూస్తున్న పెళ్లికొడుకు "ఏముంది అడగటానికి?" అన్నాడు ఫెళ్లున.

'ఏమీ లేకపోతేఎందుకొచ్చినట్టు' అనుకుంది కోపంగా ఉమ. వాళ్ల వైఖరి, అతని ధోరణి ఎంతమాత్రం ఆమెకు నచ్చలేదు.

"అమ్మాయిని లోపలికి తీసుకెళ్లండి" పెళ్లికొడుకు వదినగారు అంది.

ఉమ లోపలికి వెళ్లిపోయింది.

"ఇక మేము వస్తామండీ, సెలవ్" అన్నారు వాళ్లు నిల్చుని.

ఆడపెళ్లి వారి కుండే సహజమైన ఆదుర్దాతో "మంచిదండీ! ఏ విషయం మాకు వుత్తరం రాస్తారుగా! అన్నాడు సత్యమూర్తి."

"తప్పకుండా" అంటూ వెళ్లిపోయారు వాళ్లు.

* * *

"ఏమండీ వాళ్ల సంగతి ఏమయినా తెలిసిందా?" సావిత్రమ్మ.

"ఆఁ"

"ఏమన్నారండి?" ఆత్రతగా అన్నారావిడ.

"వారికి ఉద్యోగం చేసే అమ్మాయి కావాలట" అని అక్కడ్నుంచి వెళ్ళిపోయారు సత్యమూర్తి.

చాటునుంచి విన్న ఉమకు గొంతు నులుముతున్నంత బాధగా ఉంది. మరో వైపు 'నేను ఉద్యోగం చెయ్యటం లేదనితెలిసే వచ్చి ఈ విధంగా బాధ పెట్టాలా' అనుకుంది.

* * *

అది చలి కాలం. సాయంత్రం అయిదున్నర గంటలు కావస్తుంది.

రాజేంద్ర ఇంటికి వచ్చి ముందు గదిలో ఉన్న సోఫాలో నీరసంగా వాలిపోయాడు.

రమ అతని ఎదురు గుండా ఉన్న కుర్చీలో పడుకుని పుస్తకం చదువుతూ ఉంది. రాజేంద్రను చూసీ చూడనట్లుగా వుంది రమ.

"రమా! తల పగిలిపోతూంది. కాఫీ తీసుకురా!" అన్నాడు రాజేంద్ర కళ్ల మీంచి చేతులు తీయకుండానే!

రమ లేవలేదు. 'నన్ను కాదు' అన్నట్లుగా ఉంది ఆమె ధోరణి.

చేతులు తీసి చూశాడు. రమ కూర్చున్న చోటనే వుంది కానీ కదల లేదు.

విసురుగా లేచి వంటింటివైపు వెళ్లాడు. అక్కడ కాఫీ కలిపిన లక్షణాలు కనిపించలేదు. ఫ్లాస్కులో పోసి ఉంచిందేమో అనుకుంటే ఫ్లాస్కు కూడా లేదు. అంతే విసురుగా రమ దగ్గరికి వచ్చి "రమా! నేను అన్నది నీకు..." అన్న అతని మాట పూర్తి కాకుండానే "వినిపించింది" నిర్లక్ష్యంగా అంది రమ.

"రాగానే కాఫీ ఇవ్వటానికి నేను నౌకరును కాదు. డబ్బు పోసి మిమ్మల్ని కొనుక్కుంది చేయించుకోటానికి కానీ, చెయ్యడానికి కాదు" అంది రమ.

"రమా!" ఆవేశంగా అన్నాడు.

'ఏం చెయ్యలేవు' అన్నట్లుగా వెళ్లిపోయింది అక్కడ్నుంచి.

రాత్రి భోజనాల దగ్గర కూడా అంతే.

"అన్నం వడ్డించు."

"అన్నీ అక్కడే వున్నాయి" 'పెట్టుకు' తిను అన్న అర్థం వచ్చేలా అంది.

"అసలు నిన్ను అని ప్రయోజనం లేదు. నీ తల్లితండ్రులను..."

"షటప్! ఒక్క మాట వాళ్ళని అన్నావంటే ఏం చేస్తానో నాకే తెలియదు. అయినా వాళ్ళేం చేశారు? ఇల్లు అమ్మి నువ్వడిగినంత కట్నం ఇచ్చారనా?" హేళనగా అంది.

"కట్నం, కట్నం! ఏదో చెయ్యని నేరం చేసినట్లు మాట్లాడుతావేం?"



## ఎత్తైన తెర

మామూలు సినిమా థియేటర్ తెరకన్నా మూడింతలు పెద్దదైన తెర కలిగిన ఏడంతస్తుల మేడ ఎత్తు తెర ఉండే సినిమా థియేటర్లను ఇమాక్స్ థియేటర్స్ అంటారు. ఇవి లాస్ ఏంజలస్‌లో వున్నాయి.

ఎల్.పి.చంద్ర [ధర్మవరం]



ఈ పని నాకు పార్ట్ టైం తెలుసా?

## పిల్లలకు ప్రత్యేకం

★ కట్టెపుల్ల కు నిప్పంటించి చూడండి. ముందుగా పొగ కమ్మేస్తుంది. ఆనక మండటం మొదలయ్యాక పొగ ఇంచుమించుగా మాయమైపోతుంది ఎందుకో తెలుసా?

మనం నిప్పంటించగానే పుల్లల్లోని తేమ, గాలిలోని తేమ కలసి వేడెక్కి పొగలా కమ్ముకుంటాయి. దీనికి తోడు పొగలో కాలుతున్న వస్తువు తాలూకు కాల్చని కణాలు కొన్ని చేరి దట్టమైన పొగగా మన కళ్లలో నీళ్లు తెప్పిస్తాయి. అందుకే పచ్చి కట్టెలు కాలేటప్పుడు పొగ ఎక్కువ, సెగ తక్కువ. ఎండిన కట్టెలయితే పొగ తక్కువ, సెగ ఎక్కువానూ.

"అదీ అందరూ ఈ విధంగా అనుకుంటున్నారు కాబట్టే ఆడదాని పరిస్థితి ఈనాడు ఇంత ఘోరంగా తయారయింది" అని విసురుగా అక్కడి నుంచి వెళ్ళిపోయింది రమ.

*****

"ఏమండీ! నాదో కోరిక" అంది గీత.

"ఏమిటో చెప్పు" అన్నం తింటూ అన్నాడు కుమార్.

"నాకెప్పట్నుంచో..." నసిగింది.

"ఎప్పట్నుంచో"

"కెంపులు పొదిగిన నెక్లెస్ పెట్టుకోవాలని"

"అలాగే! తెమ్మంటావా?" అన్నాడు తేలిగ్గా

"అమ్మయ్య ఇంత తేలిగ్గా ఒప్పుకుంటాడు అనుకోలేదు అనుకుని "కాదండీ! ఇద్దరం వెళదాం" అంది గీత

"ఓ.కే. సాయంత్రం అయిందిటికల్లా సిద్ధంగా ఉండు" అని వెళ్ళిపోతుంటే కుమార్ చెయ్యి పట్టుకుంది గీత.

"ఇలా అడిగినందుకు ఏమీ అనుకోరుగా?" అంది గీత.

"బలే దానివే! నేనే నీ అవసరం కనిపెట్టి కొనాల్సిందిపోయి అడిగించుకుని కొనాల్సి వచ్చినందుకు చాలా బాధగా ఉంది. పెళ్ళికి కూడా నీకు ఏమీ ఇవ్వలేదుగా!" అన్నాడు కుమార్!

అది హైదరాబాద్‌లో పెద్ద నగల దుకాణం

గీత, కుమార్‌లను మర్యాదగా ఆహ్వానించాడు దుకాణం యజమాని. నెక్లెస్ చూపించమన్నాడు కుమార్.

ఒక్కొక్కటి తీసి చూపిస్తున్నాడు యజమాని. చూస్తున్నారు గీత, కుమార్.

"ఈ ఉంగరం ఎంతో చెప్పండి" అన్న గొంతు విన్న కుమార్‌కు అమృతం చెవుల్లో పోసినట్లనిపించింది. వెనక్కి తిరిగి చూశాడు.

స్వర్ణ

"స్వర్ణా!" అన్నాడు కుమార్

"కుమార్!" ఆశ్చర్యంగా అంది స్వర్ణ

అయోమయంగా చూస్తుంది గీత. గీత ఉనికినే మరిచారు ఇద్దరూ. అది దుకాణమని తేరుకుని "



"మా అన్నయ్య గారి అమ్మాయి పుట్టిన రోజు. అందుకని ఉంగరం కొందామని వచ్చాను " అంది స్వర్ణ గీతను చూస్తూ.

గీతను పరిచయం చెయ్యలేదు కుమార్.

'వస్తాను కుమార్' అంది స్వర్ణ.

"ఉండు స్వర్ణా! తనకు కావలసింది తీసుకున్నాక డ్రాప్ చేస్తాను" అన్నాడు కుమార్.

అనుకున్నట్లుగానే దొరికింది గీతకు కెంపులు పొదిగిన హారం. అయినా తీసుకోవాలనిపించక 'తర్వాత చూద్దాం' అంటూ ఒక చిన్న దిద్దుల జత తీసుకుంది.

కారులో ఆమెను ఇంటి దగ్గర దింపాడు కుమార్. ఆమె ఉంటున్న కాలనీ ఇంటి నంబరు గుర్తుంచుకుంది.

*****

"మీరు....నువ్వు?" అంది స్వర్ణ

"పరవాలేదు నువ్వు అనే అనండి." అంది గీత నవ్వుతూ.

"రా". అంది స్వర్ణ లోపలికి దారి తీస్తూ

అనుసరించింది గీత

'కూర్చో" అంది స్వర్ణ

చాలా సేపటి దాకా మాట్లాడుకోలేదు. స్వర్ణ కల్పించుకుని "నువ్వు వస్తావని ఊహించాను కానీ! ఇంత తొందరగా వస్తావని అనుకోలేదు" అనది స్వర్ణ.

"కుమార్ మీకు ఎలా తెలుసు?" సూటిగా అడిగింది గీత.

"నువ్వు బాధపడకూడదు" అంది స్వర్ణ

"అలాగే' నన్నట్లు తలూపింది గీత.

"కుమార్, నేను ఒకే బ్యాంకులో చేస్తున్నాం. మేము ఒకరినొకరు ఇష్టపడ్డాం. అతను నన్ను వివాహం చేసుకుంటానన్నాడు. నేను వద్దన్నాను. ఎందుకంటే వాళ్ళు బ్రాహ్మణులు. నేను క్రిష్టియన్‌ను. వాళ్ళ వాళ్ళు ఈ విషయం తెలిసి మండిపడి సంబంధాలు చూడడం ప్రారంభించారు. కాని, నన్ను దృష్టిలో ఉంచుకుని కుమార్ ఎక్కడికి వెళ్ళినా "నచ్చలేదు' అని చెప్పేవాడు ఒక రోజు 'ఈ నరకం భరించలేను. ఈ మోసం చెయ్యలేను. అంటూ రిజిస్టర్ మారేజి చేసుకుందాం' అని ఒత్తిడి చేశాడు. కాదనలేకపోయాను. ఈ విషయం తెలుసుకుని వాళ్ళ తండ్రిగారు, మిగతా బంధువులు నాకు దూరంగా బదిలీ చేయించారు. అయినా మా మధ్య ఉత్తరాలు నడుస్తూనే ఉన్నాయి. పెద్ద వాళ్ళను మోసం చెయ్యడం బాధగా ఉందని రాసేవాడు. నిన్ను చేసుకున్నట్లు నాకు ఉత్తరం రాశాడు. తర్వాత ఇదిగో ఇపుడే కలుసుకోవడం..!" అంటు ముగించింది.

"అతను ఇంత మోసం చేస్తాడని అనుకోలేదు" అంది గీత

"అతను మోసగాడు కాదు" అంది స్వర్ణ.

"నేనే అనుకుంటే నువ్వంతకన్నా పిచ్చిదానిలా ఉన్నావ్' ఈ కాలం వాళ్ళకు ప్రేమించడానికి ఒకరు, పెళ్ళి చేసుకోవడానికి ఒకరు కావాలి! ఛీ... ధైర్యంగా పెళ్ళి చేసుకున్నవాడు ధైర్యంగానే నీతో జీవితం సాగించవచ్చుగా నా గొంతు ఎందుక్కోయ్యాలి" చేతులలో ముఖం కప్పుకుని ఏడుస్తుంది గీత.

ఎలా ఓదార్చాలో స్వర్ణకు తెలియలేదు. చూస్తుండటం తప్ప

*****

"ఉమా! నీ ఫోటో ఒకటి కావాలట మీ నాన్నగారికి!" సావిత్రమ్మ అంది.

"ఎందుకు?" జడ అల్లుకుంటూ అంది ఉమ.

"వాళ్ళు అడిగారట!"

"ఎంత మంది కమ్మా ఫోటోలు పంచి పెట్టడం? నేను ఏమన్నా సినిమా యాక్టర్నా?" అంది ఉమ కోపంగా.

అలమర దగ్గరకు వెళ్ళి తీసి ఇస్తూ "ఫోటో చూస్తే ఏం తెలుస్తుందమ్మా? ఫోటోకి మనిషికి తేడా ఉండవచ్చుగదా! అయినా ఇదే ఆఖరి ఫోటో ఇక నేనివ్వను! అంది కచ్చితంగా ఉమ.

"ఆఁ! అలాగే అను. మీ నాన్నగారేమో నా మీద మండిపడుతున్నారు. ఛస్తున్నాను" అని ఫోటో తీసుకుని అక్కడ్నుంచి వెళ్ళిపోయిందావిడ.

"అంటే...అంటే.. ఇదంతా నాలోపమేనా? ఇదంతా నా తప్పేనా? ఎలా చెబితే అలాగ వింటున్నానే!? ఇంకా ఎందుకు బాధపెడతారు



నన్ను?! అనుకుంది ఉమ.

*****

రాజేంద్ర ఇంటికి వచ్చే సరికి రమ, ఎదురింటి లాయరు కూతురు వందన మాట్లాడుతున్నారు.

"హల్లో! వందనా దేవీ! ఏమిటి ఇలా దారి తప్పి వచ్చారు?"అన్నాడు రాజేంద్ర నవ్వుతూ

"ఎంత దూరమేమిటి! మీ ఇల్లు దారి తప్పడానికి" అంది ఆమె చిరు కోపంతో.

"సరదాగా అన్నాను. ఏమనుకోకు" అన్నాడు తనూ కూర్చుంటూ.

"అవును నీ పెళ్ళి అని చెప్పారే మీ నాన్నగారు" అన్నాడు రాజేంద్ర.

సమయం దొరికింది కదా అని "అవునా? అమ్మదొంగా! ఎంతకు కొనుక్కుంటున్నావు నీ భర్తను?" అంది రమ ఎత్తిపొడుస్తూ రాజేంద్రను

"రాజేంద్ర గారూ! రమ బాధ అర్థమైందనుకుంటాను. ప్రస్తుతం నేను ఎం.డి. చేస్తున్నాను. మా తల్లిదండ్రులు డాక్టర్‌నే తెచ్చారు. ఆర్థిక బాధలు లేవు. అమ్మ లెక్చరర్. నాన్న రెండు చేతులా సంపాయిస్తున్న లాయర్. నేను వారికి ఒక్కగానొక్కదాన్ని. అందుకే అడిగినంత డబ్బిచ్చి భర్తను తేగలరు. నాకది ఇష్టం లేదు. ఎందుకంటారా? మగపిల్లవాడిని చదివించినట్లు ఆడపిల్లను చదివిస్తున్నారు. వారే చదువుకావాలన్నా చెప్పిస్తున్నారు.

ఇక్కడ తేడా, మగవాడు, తను కోరిన చదువుకు సీటు రాకపోతే డొనేషన్ల పేరుతో డబ్బు పోసి చదివి, ఆ భారాన్ని 'మా చదువుకింతయింది' అంటూ ఆడపిల్లల తండ్రుల మీద వేస్తారు. ఆ పిచ్చివాళ్ళు మా అల్లుడు డాక్టరు ఇంజనీరు' అంటూ మురిసిపోతారు. అందుకే "నేను ఏం చేశానో తెలుసా? మొన్న పెళ్ళి వారు కట్నం అడిగారు మూడు లక్షలు. అతనికి డొనేషను కట్టి చెప్పించారట. నాకు డొనేషన్, సిఫారసు లేకుండా కేవలం నా ప్రతిభ ఆధారంగా డాక్టరు కోర్సు చదివాను. మరి నాకెవరివ్వాలి కట్నం? నేనెవర్ని అడగాలి? రేపు ప్రాక్టీసు పెడితే నేను రెండు చేతులా సంపాదించే డబ్బు అతనిదే కదా! అటువంటప్పుడు నేను కట్నం ఎందుకివ్వాలి? నాకిష్టం లేదని చెప్పేశాను" అంది వందన.

రమ చప్పట్లతో అభినందించింది.

"అయితే నీవు కూడా కట్న వ్యతిరేకివి అన్నమాట" అన్నాడు రాజేంద్ర?

"ఇదయిపోయిం తర్వాత ప్రాక్టీసు పెడతారా?" అంది రమ.

"లేదు ఎం.ఎస్ చేయాలని ఉంది. విదేశాలకు వెడతాను. నా డబ్బును కాక నన్ను కావాలని కోరుకునే వాడిని మాత్రమే వివాహం చేసుకుంటాను" అంది వందన.

"చిన్నమ్మాయిగారూ, అమ్మగారు కాలేజీ నుంచి వచ్చేశారట, మిమ్మల్ని రమ్మంటన్నారండి" అంటూ వచ్చాడు నౌకరు.

"వస్తాను చాలా బోర్ కొట్టించాను కదూ?'

"లేదు...లేదు చాలా మంచి విషయాలు చెప్పారు" అన్నాడు రాజేంద్ర రమ వెనుక నడుస్తూ.

"రమా రెడీనా?" అన్నాడు రాజేంద్ర

"ఆఁ అయిపోయింది" అని చీర మరొక మారు సవరించుకుని "ఇక బయలుదేరుదామా?" అంది రమ.

"ఒక్క నిమిషం" అంటూ రాజేంద్ర లోపలికి వెళ్ళి కాగితం లాంటిది తీసుకొచ్చి రమ చేతిలో పెట్టి "చూడు" అన్నాడు నవ్వుతూ అది లక్ష రూపాయల చెక్కు. కట్నం తీసుకున్న బావతు.

"ఎందుకిది?" అంది రమ అర్థంగాక.

"దీని వల్లనే కదా ఇన్నాళ్ళూ నీ అలక! అదీ కాక, నా తప్పు నేను తెలుసుకున్నాను. పైగా అయిదు వేలు జీతం, కారు, ఇల్లు ఉన్నాయి. కోరుకుంటే విదేశాలకు వెళ్ళే అవకాశం వస్తుంది. ఇంకా నాకు ఈ డబ్బు ఎందుకు? ఇది నీపేరుతో ఫిక్సెడ్ డిపాజిట్ వేయమంటావా? లేక మీ చెల్లెలి పెళ్ళికి కానుక ఇస్తావా?" అన్నాడు రాజేంద్ర.

"ఇది నిజమేనా?" అంది రమ ఆనందంలో తలమునకలవుతూ.

"నిజంగా నిజం. రమా ఇక భర్తగా నీ మనసు ఎన్నడూ బాధపెట్టను సరేనా?" అన్నాడు రాజేంద్ర.

"చాలు, నాకీ వరం చాలు!' అంటూ అతని హృదయం మీద వాలింది రమ.

*****

బిర్లా మందిర్‌కు వెళ్ళి దర్శనం చేసుకుని బయటకి వచ్చి జంటనగరాల శోభను తిలకిస్తున్నారు రమ, రాజేంద్ర.

"హలో గీత!" అంది రమ.

ఒంటరిగా నిల్చుని చూస్తున్న గీత వెనక్కి తిరిగింది "హలో రమా!" అంది సంతోషంగా.

"ఎంత సేపయింది వచ్చి! మీ ఆయనేరీ?" అంది రమ గబ గబ.

ఆ మాటకు గీత ముఖం వెల వెలబోయింది.

"రండి. అలా దూరంగా వెళ్ళి మాట్లాడుకుందాం" అన్నాడు రాజేంద్ర కల్పించుకుంటూ.

"ఏమండీ మా క్లాస్‌మెట్ గీత" అంది రమ పరిచయం చేస్తూ.

ముందుకు నడిచారు ముగ్గురూ.

"ఇక్కడ కూర్చుందాం' అంది రమ. ముగ్గురూ అక్కడ కూర్చున్నారు.

"గీత! ఇందాక నేను అడిగిందానికి సమాధానం ఏదీ?" అంది రమ మళ్ళీ.

"ఆవిడను అలా రెట్టించి అడిగితే ఇంకా బాధపడుతుంది" అన్నాడు రాజేంద్ర మందలింపుగా.

"రమతో చెబితేనే బాధ తరుగుతుంది" అంది గీత.

"అసలేం జరిగింది గీత?" అంది రమ.

"నిన్ను కావాలని కట్నం లేకుండా కోరి చేసుకున్నాడు మీ ఆయన, అదీ కాక నీ ఆశలకు తగ్గట్లు పెద్ద జీతం సంపాదించే ఆఫీసరు"

"అదే..ఆ అత్యాశే నన్ను నిలువునా ముంచింది రమా!" అంటూ వచ్చే ఏడుపు ఆపుకుంది గీత.

"గీత" అంది రమ అయోమయంగా.

"అవును రమా!" అంటూ అంతా చెప్పింది గీత.

రమకు పట్టరాని కోపం వచ్చింది "చూశారా మీ మగవారి ఘనకార్యాలు?" అంది రాజేంద్రను దెప్పుతూ. మళ్లీ గీత వైపు తిరిగి "అయితే ఇప్పుడు ఏం చేద్దామని?"

"అటువంటి అతనితో రాజీ పడి బతకలేను. ఎందుకంటే వాళ్ళిద్దరికీ ఒక రంటే ఒకరికి వల్లమాలిన ప్రేమ. పరువు కోసం నన్ను చేసుకున్నాడు. విడాకులిచ్చినందు వలన

## గడ్డి ఎలా జీర్ణ మవుతుంది ?

పశువులు మాత్రమే గడ్డిని జీర్ణం చేసుకోగలుగుతాయి. పశువుల పేగులో జీవించే బాక్టీరియమ్ లనే సూక్ష్మజీవులు ఆహారాన్ని పేగు నుండి గ్రహిస్తూ, వృక్షకణ సెల్యులోస్ కణ కవచాన్ని జీర్ణం చేసి జంతువులకు అందజేస్తూ ఉంటాయి. పేగులలో జీవించే కొన్నిరకాల బాక్టీరియమ్‌లు 'బి' విటమిన్‌ను తయారు చేస్తాయి.

సమ్మెట [హన్మకొండ



నాదే శ్రమ శక్తంటే

## పిల్లలకు ప్రత్యేకం

★ 'తల బొప్పి ఎందుకు కట్టింది?' అంటే 'దెబ్బ తగిలింద'ని చెప్పేస్తారు. అంతేనా? అసలు బొప్పి ఎందుకు ఏర్పడుతుందో తెలుసా? మీ తలతో దేన్నైనా ఢీకొట్టావనుకోండి! వెంటనే దెబ్బ తగిలిన భాగం ఉబ్బిపోతుంది. ఆ ఉబ్బడానికి కారణం - చర్మం కిందుగా ఉన్న నరాలు చిట్లి రక్తం స్రవిస్తుంది. కానీ ఆ రక్తం బయటకు రావడానికి చర్మం కూడా చిట్లితే కదా దారి? దాంతో అక్కడే పోగు పడుతుంది. బొడిపెలా మనకు కనిపిస్తుంది. పెద్ద దెబ్బ అయితే నల్లగా కాయ కాస్తుంది కూడానూ.

అతనేమీ నష్టపోడు. నష్టమంతా నాకే జరిగింది. అయినా విడాకులిచ్చి పిరికి దానిలా చచ్చిపోక, ఆత్మనిగ్రహంతో, ధైర్యంగా బతుకుతాను. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాను. ఎక్కడో అక్కడ రాకపోదు'' అంది గీత గంభీరంగా.

''నా సహకారం నీకెప్పుడూ ఉంటుంది గీతా! ఇగత కన్నా ఎలా ఓదార్చాలో నాకు తెలియటం లేదు'' అంది రమ.

''థాంక్స్ అదే చాలు నాకు'' అంది గీత.

*****

భోజనం చేసి పుస్తకం చదువుతూ అలాగే నిద్రపోయిన రమకు హఠాత్తుగా మెలకువ వచ్చింది. దానికి కారణం బజర్ అదే పనిగా మోగడం.

''ఎవరూ?'' అంది నిద్రమోహంతో తలుపు దగ్గరికి వెళ్ళి.

''రమా! నేను గీతను. త్వరగా తలుపుతియ్యి!'' అని వినపడింది.

రమకు నిద్ర మత్తు వదిలింది' ''గీతా!'' అంటూ తలుపు తీసింది.

గీత చాలా కంగారుగా ఉంది.

''రా గీతా! లోపలికి రా!'' అంది రమ

''ముందు కాస్త మంచినీళ్ళివ్వు!'' అంది గీత ఆయాసపడుతూ.

మంచినీళ్ళు తాగిం తర్వాత ''ఏమయింది గీతా అలా ఉన్నావేం?''

''ఉమ చచ్చిపోయింది రమా!'' అంది మెల్లగా గీత.

''అబద్ధం!'' అంటూ అరచింది రమ.

''నేనూ అలాగే అనుకున్నాను. మా ఇంటి పక్కవారికి ఆపరేషన్ అయితే చూడటానికి ఆస్పత్రికి వెళ్ళాను. వాళ్ళది స్పెషల్ రూము. ఆ రూము పక్క గది నుంచి గొల్లుమన్న ఏడుపులు. వెంటనే వెళ్ళాను. ఉమ నిద్రపోతున్నట్లుగా ఉంది. ఉమ చెల్లెళ్ళనుకుంటాను వాళ్ళూ ఏడుస్తున్నారు''

''ఉమ ఎందుకు చచ్చిపోయింది గీతా?'' వణుకుతున్న గొంతుతో.

''ఏముంది? పెళ్ళి కొడుకుల వేటలో వాళ్ళ నాన్న విసిగిపోయాడు. అసలు ఉమ కేం తక్కువే?''



అమ్మో, ఎంత బరువుంది!


''అవును''

''వచ్చిన ప్రతివాడు పొట్టి అనీ, ఉద్యోగం, జాతకాలనీ, ఇంకా ఏవో కారణాలు చెప్పేవారట. చుట్టు పక్కల వారు, బంధువులు ఎన్నో రకాలుగా మాటలతో హింసించేవారట. అన్నిటికీ మించి ఇంట్లో వారే ఎన్నో రకాలుగా ఏడిపించేవారట''

''అంటే ఏమనే వారు?''

''నీకు పెళ్ళి కాదని, నిన్ను చేసుకోవడానికి ఎవరూ ముందుకు రావటం లేదని, నీ వలన మా జీవితాలు, పాడైపోతున్నాయని ఇలా రకరకాలుగా'' గీత మాట పూర్తి కాకుండానే రమ ''వాళ్ళు మనుషులా! రాక్షసులా?'' అంది కోపంగా.

''ఇంకా ——మరి ఒక సంబంధం వచ్చిందట. అతను యూనివర్సిటీలో రీడరు, వరంగల్‌లో ఈ హైదరాబాద్‌కే తీసుకు వచ్చారట ఉమను. అతను ఎంతో చక్కగా మాట్లాడాడుట. ఉమ ఎంతో




సంబరపడిపోయిందట. ఇది తప్పకుండా అవుతుందనుకుందట. ఇంట్లో వాళ్ళు కూడా ఆ విధంగానే అనుకున్నారట అయితే...''

''ఏమయింది?''

''అతను వాళ్ళ ఊరెళ్ళి రాసిన సమాధానం ''ఎం.ఎ. చదువుకున్న అమ్మాయి కావాలని అది విని ఉమ తట్టుకోలేకపోయిందిట ఫలితం- ఇది'' అంది గీత.

''ఇలాంటి వాళ్ళను ఏం చేసినా తక్కువే అవుతుంది. వాడిని...'' అంది రమ ఆవేశంగా.

''ఏమీ చెయ్యలేము రమా! కారణం మన మధ్య తరగతి ఆడవాళ్ళం కనుక'' అంది గీత.

''ఇలా ఊరుకుంటే ఎంత మంది ఆడపిల్లల జీవితాలు నాశనమైపోతున్నాయో! ఎంత మంది వృద్ధ కన్యలుగా మిగిలిపోతున్నారో! దీనిక్కారణం ఆ దేవుడని అనాలా? ఈ మగ జాతిని దుయ్యబట్టాలా? పెళ్ళి ఆడదానికే కాదు మగవాడికి ఎంతో అవసరం కూడా ఉన్న దానిలో సర్దుకుపోక లేనిది రమ్మంటే ఎలా? ఈ ప్రపంచంలో అందరికీ పెళ్ళిళ్ళు అయినట్లే అయినా దీనికి అంతంలేదా? దీనికి పరిష్కారం లేదా? అయినా ఉమది ఆత్మహత్య కాదు హత్యే! ఆ దేవుడితో పాటు అందరూ అన్ని వైపుల నుంచీ ఆమె మనసును హత్య చేశారు' ఆవేశంగా అంది రమ.

''రమా! ఆడదాని జీవితం వెనుకటి కాలంలోనే బాగుండేదేమో! ఊహ తెలియనప్పుడే వివాహం చేసేవారు. అదే బాగుండేది. కాని ఇప్పుడు? పెళ్ళి ఆడదానికి శాపంగా మారింది ఒక విషవలయంగా మారింది కాదంటావా? ఉమని చూడటానికి వెళ్ళినప్పుడు ఆమె దిండు పక్కన కాగితం రెపరెపలాడుతూ ఉంది. ఎవరి బాధలో వారున్నారు. నేను మెల్లగా ఆ కాగితం తీసి చదివాను. ఆ తరువాత అన్నీ ఆమె చెల్లెల్ని అడిగి తెలుసుకున్నాను. ఇదిగో ఉమ ఆఖరి మాటలు, చదువు'' అంది గీత కాగితం ఇస్తూ:

వణుకుతున్న చేతులతో అందుకుంది రమ. అందులో ఇలా ఉంది.

''అందరు అమ్మాయిలలాగే గౌరవంగా పెళ్ళి చేసుకుని మంచి గృహిణి అనిపించుకోవాలనే అతి సామాన్యమయినే నా కోరికను తీర్చటం ఆ భగవంతుడికి కూడా ఇష్టం లేదు కాబోలు! ఇది నేను కొత్తగా చావటం కాదు. రోజూ చచ్చి బతికే దాన్ని! ఇపుడు నాకెంతో హాయిగా ఉంది. ఇంతకు మించి పరిష్కారం నాకు దొరకలేదు. నే బతికినన్నాళ్ళూ మిమ్మల్ని బాధపెట్టాను. ఇకనైనా మీరు హాయిగా, సంతోషంగా ఉండండి. ఈ జన్మలో తీరని కోరిక వచ్చే జన్మలో అయినా తీర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ

సెలవ్

''ఉమ''

''చావే పరిష్కారం అనుకుంది. పెళ్ళే జీవిత పరమావధి అనుకుని ఎంత పని చేసిం ది గీతా!'' అని ఏడుస్తూ గీత భుజాలమీద వాలిపోయింది రమ.

★